శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం

- భావార్థముతో -

శ్రీరస్తు

శుభమస్తు



అవిఘ్నమస్తు

సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం - భావార్థముతో -

01. కౌశల్యాసుప్రజా రామ పూర్వా సంధ్యా ప్రవర్తతే।
ఉత్తిష్ఠ నరశార్దూల కర్తవ్యం దైవ మాహ్నికమ్॥

కౌశల్యాదేవి సత్సంతానమైన ఓ శ్రీరామా! తూర్పు తెల్లవారుచున్నది. దేవపూజాది దినకృత్యములు నెరవేర్చవలయును. ఓ పురుషోత్తమా! నిద్రమేల్కొనుము.

02. ఉత్తిష్ఠోత్తిష్ఠ గోవింద ఉత్తిష్ఠ గరుడధ్వజ।
ఉత్తిష్ఠ కమలాకాన్త త్రైలోక్యం మంగళం కురు॥

ఓ గోవిందా! నిద్రనుండి మేల్కొనుము. ఓ గరుడధ్వజా! వేగ లెమ్ము. ఓ కమలాపతీ! వేగ మేల్కొని ముల్లోకములకు శుభ మొనగూర్చుము.

03. మాత స్సమస్త జగతాం మధుకైటభారేః
వక్షో విహారిణి మనోహర దివ్యమూర్తే।
శ్రీస్వామిని శ్రితజన ప్రియదానశీలే
శ్రీవేంకటేశదయితే తవ సుప్రభాతమ్॥

ఎల్ల లోకముల గన్నతల్లివి, సదా విష్ణు వక్షఃస్థలమున నుండు దానవు, మనోహరమగు సుందరాకారము గలదానవు, ఆశ్రయించిన వారికి కోరిన కోర్కెల నొసగుదానవగు ఓ ఈశ్వరీ! శ్రీవేంకటేశదయితా! లక్ష్మీదేవీ! నీకు సుప్రభాత మగుగాక.

04. తవ సుప్రభాత మరవిందలోచనే
భవతు ప్రసన్న ముఖచంద్రమండలే।

విధిశంకరేంద్ర వనితాభి రర్చితే
వృషశైలనాథదయితే దయానిధే॥

దేవీ! నీవు తామరపువ్వులవంటి కన్నులు గలదానవు. చంద్రబింబమువలె ప్రసన్నమగు నెమ్మోము గలదానవు. బ్రహ్మ, మహేశ్వర, దేవేంద్రుల భార్యలగు సరస్వతీ, పార్వతీ, శచీదేవులచే నిత్యము పూజింప బడుదానవు. దయానిధివి. వృషభాచలపతియగు శ్రీవేంకటేశ్వరునకు ప్రియురాలవు. ఓ తల్లీ! నీకు సుప్రభాతమగుగాక.

05. అత్ర్యాదిసప్త ఋషయస్సముపాస్య సంధ్యాం
ఆకాశసింధుకమలాని మనోహరాణి।
ఆదాయ పాదయుగ మర్చయితుం ప్రపన్నాః
శేషాద్రిశేఖరవిభో తవ సుప్రభాతమ్॥

అత్రి మొదలగు సప్తఋషులు వేకువనే సంధ్యావందనము సల్పి, ఆకాశ గంగయందలి మేటి తామరలను గొని నీ పాదయుగళమును పూజింప వచ్చియున్నారు. ఓ శేషాచలపతీ! నీకు సుప్రభాతమగుగాక.

06. పంచాననాబ్జభవ షణ్ముఖవాసవాద్యా
స్త్రైవిక్రమాదిచరితం విబుధాః స్తువంతి।
భాషాపతిః పఠతి వాసరశుద్ధి మారాత్
శేషాద్రిశేఖరవిభో తవ సుప్రభాతమ్॥

బ్రహ్మ, మహేశ్వరుడు, కుమారస్వామి, దేవేంద్రుడు మొదలగు దేవతలు నీ త్రివిక్రమావతారము మొదలగు దివ్య చరితములను స్తోత్రము చేయుచున్నారు. బృహస్పతి చేరువలో పంచాంగము చదువు చున్నాడు. ఓ శేషాచలపతీ! నీకు సుప్రభాతమగుగాక.

Kiron Type Institute
కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

07. ఈషత్ప్రపుల్ల సరసీరుహనారికేళ
పూగద్రుమాదిసుమనోహర పాలికానామ్।
ఆవాతి మంద మనిలః సహ దివ్యగంధైః
శేషాద్రిశేఖరవిభో తవ సుప్రభాతమ్॥

కొద్దిగా విచ్చిన తామరపూలయొక్కయు, కొబ్బరి, పోక మొదలగు చెట్ల మనోహరములగు మోవులయొక్కయు, దివ్యపరిమళముతో గూడి గాలి మెల్లగా వీచుచున్నది. ఓ శేషాచలపతీ! నీకు సుప్రభాతమగుగాక.

08. ఉన్మీల్య నేత్రయుగ ముత్తమ పంజరస్థాః
పాత్రావశిష్ట కదలీఫల పాయసాని।
భుక్త్వా సలీల మథ కేళిశుకాః పఠంతి
శేషాద్రిశేఖరవిభో తవ సుప్రభాతమ్॥

ఓ వేంకటేశ్వరస్వామీ! మేలైన పంజరములందు పెంపుడు చిలుకలు కన్నులు తెరచి, గిన్నెలలో ఆరగించగా మిగిలిన అరటిపండ్లను, పాయసమును తిని విలాసముగా పాడుచున్నవి. నీకు సుప్రభాతమగుగాక.

09. తంత్రీప్రకర్ష మధురస్వనయా విపంచ్యా
గాయ త్యనంత చరితం తవ నారదోపి।
భాషాసమగ్ర మసకృత్కరచారరమ్యం
శేషాద్రిశేఖరవిభో తవ సుప్రభాతమ్॥

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్
Kiron Type Institute

నారదమహాముని తంతుల నీడ్చి పట్టుటచే మధురనాదము గల వీణతో గూడ భాషామయమైన నీ యనంత చరితమును పలుమార్లు రమ్యముగా చేయాడించుచు గానము చేయుచున్నడు. ఓ శేషాచలపతీ! నీకు సుప్రభాతమగుగాక.

10. భృంగావళీ చ మకరంద రసానువిద్ధ
ఝుంకారగీతనినదైః సహ సేవనాయ।
నిర్యాత్యు పాంతసరసీ కమలోదరేభ్యః
శేషాద్రిశేఖరవిభో తవ సుప్రభాతమ్॥

తుమ్మెదలగుంపు మకరందరసపానముచే విజృంభించిన ఝుంకార గీతముల ధ్వనులతో సమీప సరస్సులందలి తామరపూవులలో నుండి వెలువడి మిమ్ము సేవించుటకు వచ్చుచున్నది. ఓ శేషాచలపతీ! నీకు సుప్రభాతమగుగాక.

11. యోషాగణేన వరదధ్ని విమథ్యమానే
ఘోషాలయేషు దధిమంథన తీవ్రఘోషాః।
రోషాత్కలిం విదధతే కకుభశ్చ కుంభాః
శేషాద్రిశేఖరవిభో తవ సుప్రభాతమ్॥

గొల్లయిండ్లలో గొల్లభామలు పెఱుగు చిలుకుచున్నారు. ఆ చిలికిన చప్పుడు ప్రతిధ్వనించుచు, పెఱుగుకడవలును, దిక్కులును తగవు లాడుచున్నవా యనునట్లు ఘోషించుచున్నది. ఓ శేషాచలపతీ! నీకు సుప్రభాతమగుగాక.

12. పద్మేశమిత్ర శతపత్ర గతాళివర్ణాః
హర్తుం శ్రియం కువలయస్య నిజాంగలక్ష్మ్యా।
భేరీనినాదమివ బిభ్రతి తీవ్రనాదం
శేషాద్రిశేఖరవిభో తవ సుప్రభాతమ్॥

పద్మినీవల్లభుడగు సూర్యునకు మిత్రములైన తామరల యందుండు తుమ్మెదలు తమ దేహకాంతిచే కలువల నల్లని కాంతి హరించుటకై భేరి వాయించునవి వలెనే తీవ్రనాదము చేయుచున్నవి. ఓ వేంకటాచలపతీ! నీకు సుప్రభాతమగుగాక.

13. శ్రీమన్నభీష్ట వరదాఖిలలోకబంధో
శ్రీ శ్రీనివాస జగదేక దయైక సింధో।
శ్రీదేవతా గృహ భుజాంతర దివ్యమూర్తే
శ్రీ వేంకటాచలపతే తవ సుప్రభాతమ్॥

శ్రీమంతుడగు ఓ వేంకటాపతీ! కోరిన వరములనెల్ల నొసగువాడవు. సకలలోక బాంధవుడవు. పూజ్యురాలగు లక్ష్మీదేవికి నివాసస్థానమైన వాడవు. జగత్తులో నీవే దయానిధివి. లక్ష్మీదేవికి నివాసమగు పెన్నురముచే మనోహరమగు మూర్తి గలవాడవు. స్వామీ! నీకు సుప్రభాతమగుగాక.

14. శ్రీస్వామి పుష్కరిణికాప్లవ నిర్మలాంగాః
శ్రేయోర్థినో హరవిరించి సనందనాద్యాః।
ద్వారే వసంతి వరవేత్రహతో త్తమాంగా
శ్రీ వేంకటాచలపతే తవ సుప్రభాతమ్॥

బ్రహ్మ, మహేశ్వరుడు, సనందనమహర్షి మొదలగు వారందరును శ్రేయస్సు కొరకు శ్రీస్వామి పుష్కరిణియందు మునిగి నిర్మలదేహులై వచ్చి తలలపై బెత్తపుదెబ్బలను తినుచు, వాకిట వేచియున్నారు. ఓ వేంకటాచలపతీ! నీకు సుప్రభాతమగుగాక.

15. శ్రీశేషశైల గరుడాచల వేంకటాద్రి
నారాయణాద్రి వృషభాద్రి వృషాద్రి ముఖ్యామ్।

ఆభ్యాం త్వదీయవసతే రనిశం వదంతి
శ్రీ వేంకటాచలపతే తవ సుప్రభాతమ్॥

ఓ వేంకటాచలపతీ! నీ నివాసమగు ఈ తిరుమలకొండను శేషాద్రి, గరుడాచలము, వేంకటగిరి, నారాయణగిరి, వృషభాచలము, వృషాద్రి మొదలగు నామములతో పేర్కొందురు. నీకు సుప్రభాతమగుగాక.

16. సేవాపరాః శివసురేశకృశానుధర్మ
రక్షోంబునాథ పవమాన ధనాదినాథా।
బద్ధాంజలి ప్రవిలసన్నిజ శీర్షదేశాః
శ్రీ వేంకటాచలపతే తవ సుప్రభాతమ్॥

ఈశ్వరుడు, ఇంద్రుడు, అగ్ని, యముడు, నిరృతి, వరుణుడు, వాయువు, కుబేరుడునగు ఎనిమిదిమంది దిక్పాలకులును నీ సేవకై శిరములందు కేల్మోడ్చి వేచియున్నారు. ఓ వేంకటాచలపతీ! నీకు సుప్రభాతమగుగాక.

17. ధాటీషు తే విహగరాజ మృగాధిరాజ
నాగాధిరాజ గజరాజ హయాధిరాజాః
స్వస్వాదికార మహిమాదిక మర్థయంతే
శ్రీ వేంకటాచలపతే తవ సుప్రభాతమ్॥

ఓ వేంకటాచలపతీ! నీ వాహ్యాళులందు గరుడుడు, సింహము, ఆదిశేషుడు, గజేంద్రుడు, తురగేంద్రుడును వారి వారి అధికార మహిమాదికమును యాచించు చున్నారు. ఓ స్వామీ! నీకు సుప్రభాతమగుగాక.

18. సూర్యేందుభౌమబుధవాక్పతి కావ్యసౌరి
స్వర్భానుకేతు దివిషత్పరిష త్ప్రధానాః।
త్వద్దాసదాస చరమావధి దాసదాసాః
శ్రీ వేంకటాచలపతే తవ సుప్రభాతమ్॥

ఓ స్వామీ! సూర్యుడు, చంద్రుడు, అంగారకుడు, బుధుడు, బృహస్పతి, శుక్రుడు, శని, రాహువు, కేతువు అను దేవసభా ప్రధానులగు నవగ్రహములును, మీదాస దాస చరమావధి దాసానుదాసులై యున్నారు. ఓ వేంకటాచలపతీ! నీకు సుప్రభాతమగుగాక.

19. త్వత్పాదధూళి భరితస్ఫురితో త్తమాంగాః
స్వర్గాపవర్గనిరపేక్ష నిజాంతరంగాః
కల్పాగమాకలనయా కులతాం లభంతే
శ్రీ వేంకటాచలపతే తవ సుప్రభాతమ్॥

ఓ వేంకటాచలపతీ! నీ పాదధూళిని శిరమున ధరింపగల్గినవారు, స్వర్గ మోక్షములను కూడ నొల్లక మఱోక కల్పము వచ్చునను నూహచే వ్యాకులపడుచుందురు. ఈ శ్వేత వరాహ కల్పము తర్వాత నీ కొండయందీ దేవుని కింత మహిమ యుండ దనియు, ఈ కల్పమునందే మిక్కిలి గొప్ప మహిమ కలదనియు పురాణములందు ప్రసిద్ధము. ఓ వేంకటాచలపతీ! నీకు సుప్రభాతమగుగాక.

20. త్వద్గోపురాగ్రశిఖరాణి నిరీక్షమాణాః
స్వర్గాపవర్గపదవీ పరమాం శ్రయంతః।
మర్త్యా మనుష్యభువనే మతి మాశ్రయంతే
శ్రీ వేంకటాచలపతే తవ సుప్రభాతమ్॥

స్వర్గ మోక్షములకు పోవువారుకూడా త్రోవలో మీ దేవాలయ గోపుర శిఖరములను జూచి ఆనంద పారవశ్యమున స్వర్గ మోక్షముల నొల్లక, ఈ మానవలోకముననే మిమ్ముల సేవించు భాగ్యము కలుగ గలదని ఇందే పుట్టగోరుచుందురు. ఓ వేంకటాచలపతీ! నీకు సుప్రభాతమగుగాక.

21. శ్రీభూమినాయక దయాదిగుణామృతాబ్ధే
దేవాధిదేవ జగదేక శరణ్యమూర్తే।
శ్రీమన్ననంత గరుడాదిభి రర్చితాంఘ్రే
శ్రీ వేంకటాచలపతే తవ సుప్రభాతమ్॥

ఓ దేవదేవా! వేంకటాచలపతీ! శ్రీ, భూదేవులకు నాయకుడవు. దయాది గుణములకు పాలసముద్రమువంటి వాడవు. ఈ లోకమునకంతటికిని నీవొక్కడవే శరణ్యుడవు. అనంత గరుడాదులచే పూజింపబడు పాదములు గలవాడవు. శ్రీమంతుడవు. ఓ స్వామీ! నీకు సుప్రభాతమగుగాక.

22. శ్రీపద్మనాభ పురుషోత్తమ వాసుదేవ
వైకుంఠ మాధవ జనార్ధన చక్రపాణే।
శ్రీవత్సచిహ్న శరణాగత పారిజాత
శ్రీ వేంకటాచలపతే తవ సుప్రభాతమ్॥

ఓ పద్మనాభా! పురుషోత్తమా! వాసుదేవా! వైకుంఠా! మాధవా! ఓ జనార్ధనా! చక్రపాణీ! శ్రీవత్సచిహ్నా! శరణార్థులకు పారిజాతము వంటివాడా! వేంకటాచలపతీ! నీకు సుప్రభాతమగుగాక.

23. కందర్పదర్ప హరసుందర దివ్యమూర్తే
కాంతాకుచాంబురుహకుట్మల లోలదృష్టే।

కళ్యాణ నిర్మలగుణాకర దివ్య కీర్తే
శ్రీ వేంకటాచలపతే తవ సుప్రభాతమ్॥

మన్మధుని దర్పమును హరించు సుందరమూర్తీ! తామరమొగ్గల వంటి ప్రియురాలి స్తనములందు ప్రసరించు చూపులుగలవాడా! అనంత కళ్యాణ నిర్మల గుణములకు స్థానమగు దివ్యకీర్తిగలవాడా! వేంకటాచలపతీ! నీకు సుప్రభాతమగుగాక.

24. మీనాకృతే కమఠ కోల నృసింహ వర్ణిన్
స్వామిన్ పరశ్వథ తపోధన రామచంద్ర।
శేషాంశరామ యదునందన కల్కిరూప
శ్రీ వేంకటాచలపతే తవ సుప్రభాతమ్॥

ఓ స్వామీ! నీవు మత్స్యము, కూర్మము, వరాహము, నరసింహము, వామనుడు, పరశురాముడు, శ్రీరాముడు, బలరాముడు, శ్రీకృష్ణుడు, కల్కియను పది యవతారములు లోకోద్ధరణమునకై దాల్చినవాడవు. వేంకటాచలపతీ! నీకు సుప్రభాతమగుగాక.

25. ఏలా లవంగ ఘనసార సుగంధి తీర్థం
దివ్యం వియత్సరితి హేమ ఘటేషు పూర్ణమ్।
ధృత్వాద్య వైదిక శిఖామణయః ప్రహృష్టాః
తిష్ఠంతి వేంకటపతే తవ సుప్రభాతమ్॥

వైదికోత్తములు ఏలకులు, లవంగాలు, పచ్చకర్పూరము, వీనిచే సువాసితమైన, దివ్యమైన, ఆకాశగంగ నీటిని బంగారు కడవల నిండుగ మోచి మీ ఆరాధనకై సంతోషముతో వేచి యున్నారు. వేంకటాచలపతీ! నీకు సుప్రభాతమగుగాక.

26. భాస్వా నుదేతి వికచాని సరోరుహాణి
సంపూరయంతి నినదైః కకుభో విహంగాః।
శ్రీ వైష్ణవా స్సతతమర్థిత మంగళాస్తే
ధామాశ్రయంతి తవ వేంకట సుప్రభాతమ్॥

ఓ వేంకటాచలపతీ! సూర్యుడుదయించుచున్నాడు. తామరలు వికసించుచున్నవి. పక్షులు కలకల శబ్దములచే నలుదిక్కుల నింపుచున్నవి. శ్రీవైష్ణవులు మంగళముల గోరుచు సన్నిధిలో వేచి యున్నారు. స్వామీ నీకు సుప్రభాతమగుగాక.

27. బ్రహ్మాదయ స్సురవరా స్సమహర్షయస్తే
సంతస్సనందన ముఖాస్త్వథ యోగివర్యాః।
ధామాంతికే తవ హి మంగళ వస్తుహస్తాః
శ్రీ వేంకటాచలపతే తవ సుప్రభాతమ్॥

ఓ వేంకటేశా! బ్రహ్మ మొదలగు దేవతలందరును, ఋషీశ్వరులును, సనందుడు మొదలగు యోగీశ్వరులును, మంగళములగు వస్తువులను చేబూని నీ సన్నిధిలో వేచియున్నారు. స్వామీ నీకు సుప్రభాతమగుగాక.

28. లక్ష్మీనివాస నిరవద్య గుణైకసింధో
సంసార సాగర సముత్తరణైకసేతో।
వేదాంతవేద్య నిజవైభవ భక్తభోగ్య
శ్రీ వేంకటాచలపతే తవ సుప్రభాతమ్॥

ఓ శ్రీనివాసా! కళ్యాణగుణసాగరా! నీవు ఈ సంసార సముద్రమును దాటుటకు వంతెన వంటివాడవు. ఉపనిషత్తులచే తెలిసికొనదగిన వైభవము గలవాడవు. ఓ భక్త భోగ్యా! వేంకటాచలపతీ! స్వామీ! నీకు సుప్రభాతమగుగాక.

28. ఇత్థం వృషాచలపతే రిహ సుప్రభాతం
ఏ మానవాః ప్రతిదినం పఠితుం ప్రవృత్తాః।
తేషాం ప్రభాతసమయే స్మృతి రంగభాజాం
ప్రజ్ఞాం పరార్థసులభాం పరమాం ప్రసూతే॥

ప్రాతఃకాలమందు (ప్రొద్దుటివేళ) ఈ సుప్రభాత స్తోత్రమును ఏ మానవులు ప్రతి దినము భక్తితో చదువుదురో వారికి వేంకటేశ స్మరణము సులభముగా మోక్షము నందించు పరమ ప్రజ్ఞను కలుగజేయును.

॥ ఓం శాంతిః శాంతిః శాంతిః ॥

– – ఇతి శ్రీ వేంకటేశ్వర సుప్రభాతమ్ సంపూర్ణమ్ – –


S.R.K
(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి.-944 044 9650, 994 994 1430)